# ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలి

◆ జిల్లా ఎన్నికల అధికారి రవినాయక్

◆ రిటర్నింగ్, నోడల్ అధికారులతో వీసీ

మహబూబ్‌నగర్, అక్టోబర్ 25: శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న దృష్ట్యా రిటర్నింగ్ అధికారులు ముందస్తు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. బుధవారం ఎస్పీ శ్రీహర్షవర్ధన్‌తో కలిసి శాసనసభ ఎన్నికలకు సంబంధించి వివిధ అంశాలతోపాటు నామినేషన్లపై రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో వీసీలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫారం-8పై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రాసెస్ చేయాల్సి ఉన్న ఫారాలన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. రిటర్నింగ్ అధికారులు, ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్ల ప్రతిపాదనలను తక్షణమే పంపించాలని, ఇప్పటికే ఉన్న ఆవరణలోనే ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్లు ఉండాలన్నారు. నవంబర్ 3నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న సందర్భంగా అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ముందే చేసుకోవాలన్నారు. అవసరమైన నామినేషన్ల పత్రాల సెట్లు, ఇతర సామగ్రి, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు తగు ఏర్పాట్లు, సిబ్బంది వంటివి సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి ఇచ్చే శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల విధులు నిర్వహించేందుకు జారీ చేసిన ఉత్తర్వులు అందరికీ అందేవిధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధింత నోడల్ అధికారితోపాటు, జిల్లా అధికారులను ఆదేశించారు. ఏ ఒక్కరికీ ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వొద్దని, అందరు తప్పనిసరిగా విధులకు సహాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సువిధ ద్వారా ఎప్పటి దరఖాస్తులకు అప్పుడే అనుమతులివ్వాలని, ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచకూడదని తెలిపారు. ఇప్పటి వరకు సీ-విజిల్ ద్వారా 7దరఖాస్తులు రాగా 7 పరిష్కరించినట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా.., సీ విజిల్‌పై ఇంకా ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్‌పై అవగాహన కల్పించాలని, 1950 కింద వచ్చిన ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించాలన్నారు.

సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్‌ను రిటర్నింగ్ అధికారులు, పోలీస్ అధికారులతో సంప్రదించి పంపించాలని, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల పనితీరు పెంచాలని ఆదేశించారు. ఓటుహక్కు, ఓటు ప్రాధాన్యత, ఓటరు నమోదు అంశాలపై స్వీప్ నోడల్ అధికారి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లా ఎన్నికల ప్రణాళికను వెంటనే పంపాలని, వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ చేయించేందుకు ఇప్పటి నుంచే ఏర్పాటు చేసుకోవాలన్నారు.

పీడబ్ల్యూడీ ఓటర్లు, ఇతర ఓటర్ల సంక్షేమంపై తీసుకున్న చర్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాస్థాయి ఫిర్యాదుల కమిటీ ఇప్పటి వరకు 65 కేసులకు సంబంధించి నగదు సీజ్ చేసి 42 కేసులను సంబంధించి నగదు విడుదల చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రతి నోడల్ టీం ఇతర నోడల్ అధికారులు, జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి సమస్యలు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో జడ్చర్ల రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో అనిల్‌కుమార్, దేవరకద్ర రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, నోడల్ అధికారులు, తాసీల్దార్లు తదితరులు ఉన్నారు.



అధికారులతో వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్




చౌదర్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులకు గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

## బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

మహ్మదాబాద్, అక్టోబర్ 25: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులవుతూ రోజురోజుకూ పార్టీకి మరింత ఆదరణ పెరుగతున్నది. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సంక్షేమాలతోపాటు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి చేసిన అభివృద్ధి, ఆయన పనితీరు నచ్చి వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లోకి వచ్చి చేరుతున్నారు. మండలంలోని చౌదర్‌పల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్ర్యనాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వడ్డేరాజు, కావలి పెద్దభీమయ్య, రాంజనాయక్, రూప్‌సింగ్, చారి, వెంకట్‌నాయక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్ చేరారు.

## నేడు వార్డుల్లో ప్రచారం

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 25: అసెంబ్లీ ఎన్నిల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ దూసుకుపోతున్నది. బుధవారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని పాలకొండలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల ప్రచారాన్ని ప్రాంభించారు. 9వ వార్డు పాలకొండ, మర్లు, 4వ వార్డు ఎదిర, 3, 4, 5వ వార్డు హౌజింగ్‌బోర్డుకాలనీ, 10వ వార్డు సాయిరాంకాలనీ, 20వ వార్డు దుబాయ్‌బంగ్లా తదితర ప్రాంతాల్లో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణ ప్రగతికి సంబంధించి ప్రత్యేక బుక్‌లెట్‌ను వార్డుల్లో పంపిణీ చేశారు. 10ఏండ్లలో బీఆర్‌ఎస్ పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మహబూబ్‌నగర్‌లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు ఇంటింటి వివరిస్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రచారంలో ప్రజాపతినిధులు, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఒక పక్క బీఆర్‌ఎస్ జోరుగా ప్రచారం చేపడుతుంటే..మిగతా పార్టీలు అభ్యర్థులు ఎవరో తెలియక.. ఏం ప్రచారం చేయాలో అర్థంకాక నానా తంటాలు పడుతున్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Jadcherla కి చెందిన MD. Mohammad S/o MD. Jahangir aged 23 years, Occ: Business, R/o H.NO.7-83/4, Balajinagar, Jadcherla, near Sheshu Market, Mahabubnagar Dist., **Applicant / Borrower,** Mohammed Jahangeer S/o MD. Ibrahim, aged 52 years, Occ: Business, R/o H.No.7-83/4, Balajinagar, Jadcherla, Near Sheshu Market, Mahabubnagar Dist., **Co-Applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**

Residential House No.7-83/4 over plot No.33 in Sy.No.500/AA, extent 192 Sq.Yards, situated at Jadcherla Village & Mandal, Mahabubnagar Dist.,

**Bounded by: East:** Plot No.34, **West:** 20 Ft. road, **North:** Plot No.32, **South:** 30 Ft. road

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

## బైక్‌లు ఢీకొని వ్యక్తి దుర్మరణం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, అక్టోబర్ 25: జిల్లా కేంద్రంలో రెండు బైక్‌లు ఢీకొన్ని వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన బుధవారం చోటుచేసుకున్నదని మహబూబ్‌నగర్ రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. నల్లగొండ జిల్లా కనగల్ మండలం డోరేపల్లికి చెందిన నర్సింహ(40) జడ్చర్లలో కూలీ పనులు చేస్తూ జీవించేవాడు. మహబూబ్‌నగర్ నుంచి జడ్చర్ల వైపు తన బైక్‌పై వెళ్తుండగా.. జడ్చర్ల నుంచి మహబూబ్‌నగర్‌కు వస్తున్న మరో బైక్ ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ఘటనలో నర్సింహ తన బైక్‌పై నుంచి పడిపోవడంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో బైక్‌పై ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి. మృతదేహాన్ని జిల్లా దవాఖానలోని మార్చరీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దసరా లక్కీడ్రాను సద్వినియోగం చేసుకోవాలి

◆ ప్రయాణికుల నుంచి విశేషస్పందన

◆ ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీదేవి


మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 25: దసరా పండుగను పురస్కరించుకొని ఆర్టీసీ ప్రకటించిన లక్కీడ్రాకు ప్రయాణికుల నుంచి విశేషస్పందన ఉందని ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీదేవి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసి డ్రా బాక్సులును పరిశీలించి ప్రయాణీకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 30వ తేదీ వరకు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు టీఆర్‌ఎస్ ఆర్టీసీ ఆఫర్ అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణీకులు టికెట్ వెనుక పేరు, ఫోన్ నెంబర్ రాసి బస్టాండ్లలోని డ్రాప్ బాక్సుల్లో వేయాలని సూచించారు. ప్రతి రీజియన్ పరిధిలో ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలను ఎంపిక చేసి నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. డ్రా ద్వారా ఎంపిక చేసి ఒక్కొక్కరికీ రూ.9,900 చొప్పున నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి బస్టాండ్‌లో మహిళలు, పురుషులకు లక్కీ డ్రా బాక్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎం సుజాత ఉన్నారు.



లక్కీడ్రా బాక్సుల్లో టికెట్లు వేస్తున్న ప్రయాణికులు

## సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలి

హన్వాడ, అక్టోబర్ 25: మండలంలో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన అభివృద్ధిని చూసి మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బుధవారం హన్వాడలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే 22వ బూత్ ఇన్‌చార్జితో సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంబులయ్య, నాయకులు శ్రీనివాసులు, సత్యం, యాదయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, బాలకిష్టయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.



సంగనోనిపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

## బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

కోయిలకొండ, అక్టోబర్ 25: బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం సంగనోనిపల్లిలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ గెలిపించాలని కోరారు. మండలంలోని సురారం, బూర్గుపల్లి, బోడోనిగుట్టతండా తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు అనిత, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హన్వాడలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. **Cont. 7799955358, 7799955357**
NT-MBNR

**WANTED**

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడీస్) కావలెను. **Call +91 9059899575, 9885781835, 9398226899**
NT-MBNR

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PLOT FOR SALE**

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794